క్లుప్తంగా

కాంగ్రెస్ విజయం ఖాయం

ఏన్కూరు: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ విజయం ఖాయమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గప్రసాద్ అన్నారు. స్థానిక కమ్మవారి కళ్యాణమండపంలో బూత్ స్థాయి సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు బూత్‌స్థాయిలో ఓటర్లను చైతన్యం చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చే సంక్షేమ పథకాలు ప్రచారం చేయలన్నారు. గెలుపే లక్ష్యంగా పని చేయలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాణోతు విజయభాయి, మాళోతు రాందాస్‌నాయక్, బాలాజి నాయక్, పాశం శ్రీనివాసరావు, రోశయ్య, ఉప్పెర్ల ఆనందప్రసాద్, నల్లమల శివకుమార్ పాల్గొన్నారు.

సంఘటితమైతేనే హక్కుల సాధన

కారేపల్లి: సంఘటితమైతేనే హక్కుల సాధన సాధ్యమని శ్రీ విజయ విఘ్నేశ్వర బ్రహ్మణ అర్చక పురోహిత అధ్యక్షుడు గుండు రామచంద్రమూర్తి అన్నారు. మంగళవారం కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి శ్రీ కోటమైసమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో శ్రీ విజయ విఘ్నేశ్వర బ్రహ్మణ అర్చక పురోహిత సంఘం 11వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా..శ్రీకోటమైసమ్మ తల్లి కి అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి గణపతిభట్ల మధుసూధనశర్మ, ఉపాధ్యక్షులు సురేష్ శర్మ, కార్యదర్శి గణపతిభట్ల లక్ష్మీనారాయణ, అర్చకులు ఈశ్వర శాస్త్రి, కొత్తలంక కై లాషవ శర్మ, నాగసాయి శర్మ తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులర్ చేయకుంటే సమ్మెకు దిగుతాం..


వినతిపత్రం అందజేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలు

సత్తుపల్లిటౌన్: కాంట్రాక్టు పద్దతిలో పదహారు సంవత్సరాలుగా పని చేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలను బేషరతుగా ప్రభుత్వం రెగ్యులర్ చేయకుంటే సమ్మెకు దిగుతామని సెకండ్ ఏఎన్ఎంలు అన్నారు. మంగళవారం తహసీల్దార్ కె.యోగేశ్వరరావును కలిసి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంలు కృష్ణవేణి, మిరియ, హైమావతి, సుమతి, లక్ష్మి, సునీత, సంధ్య, రమాదేవి, రత్నకుమారి, పద్మ పాల్గొన్నారు.

గొర్రెల యూనిట్లు పంపిణీ


గొర్రెల యూనిట్లు పంపిణీ చేస్తున్న చైర్మన్ మహేష్, ఎంపీపీ హైమావతి

సత్తుపల్లిరూరల్: రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన 18 మంది గొల్లకురుమ లబ్దిదారులకు మంగళవారం పశువైద్యాధికారి డాక్టర్ గంగాధర్, డాక్టర్ సాహిత్య ఆధ్వర్యంలో యూనిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కమిషనర్ కె.సుజాత, ఎంపీపీ దొడ్డా హైమావతి, జెడ్పీటీసీ కూసంపూడి రామారావు, ఆత్మ చైర్మన్ వనమా వాసు, దొడ్డా శంకర్‌రావు, గొర్రెల సంఘం అధ్యక్షుడు దూదిపాల నర్సింహారావు, కౌన్సిలర్ దూదిపాల రాంబాబు, సత్యనారాయణ, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్య్ర ఫలాలు అందరికీ అందించాలి


మాట్లాడుతున్న భూక్యవీరభద్రం

ఏన్కూరు: పోరాడి సాధించుకున్నా స్వాతంత్య్ర ఫలాలు పాలకవర్గాలు అన్ని వర్గాల ప్రజలకు అందించాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్య వీరభద్రం కోరారు. మండల కేంద్రంలో గిరిజన సంఘం సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సెప్టెంబర్ 19, 20, 21 తేదీల్లో ఆదివాసీ రాష్ట్రీయ మంచ్ గిరిజన జాతీయ మహాసభలు, బహిరంగసభ తమిళనాడు రాష్ట్రం నమక్కల్ జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని వాటిని విజయవంతం చేయాలని కోరారు. గిరిజన సంఘం పోరాట ఫలితంగా విజయాలు సాధించామని, భవిష్యత్‌లో గిరిజన హక్కుల కోసం ఉద్యమాన్ని నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాణోతు బాలాజి, గుగులోతు ప్రసాద్, శోభన్ నాయక్ పాల్గొన్నారు.

త్రివర్ణ శోభితం..

అంబరాన్నంటిన స్వాతంత్య్ర దినోత్సవ సంబురాలు

77వ స్వాతంత్య్ర దినోత్సవ సంబురాలు మంగళవారం సత్తుపల్లి, మధిర, వైరా నియోజకవర్గాల్లో అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాలు, పార్టీల కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించి వందనం సమర్పించారు. స్వాతంత్య్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి చేసిన త్యాగాలు కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్


గాంధీ వేషధారణలో చిన్నారి


సత్తుపల్లి: మున్సిపల్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న చైర్మన్ కూసంపూడి మహేష్


వైరా: క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్


మధిర: ట్రెయినీ ఐపీఎస్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న చిన్నారి


కొణిజర్ల: జెండావిష్కరిస్తున్న ఎంపీపీ గోసు మధు


బోనకల్: తహసీల్దార్ కార్యాలయంలో..


తల్లాడ: తహసీల్దార్ కార్యాలయంలో..


సత్తుపల్లిరూరల్: మండల పరిషత్ కార్యాలయంలో..


చింతకాని: ఎంపీడీఓ కార్యాలయంలో..


ముదిగొండ: పోలీస్ స్టేషన్‌లో...


కల్లూరు: జెండా ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ అశోక చక్రవర్తి


కారేపల్లి: బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో..


జెండావిష్కరణలో కాంగ్రెస్ నాయకుడు సుధాకర్


ఏన్కూరు: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్


సత్తుపల్లిటౌన్: జాతీయ జెండా ఆవిష్కరణలో 6వ అదనపు జిల్లా జడ్జి అపర్ణ


మధిర: జెండా ఎగురవేస్తున్న సీఐ వసంత్‌కుమార్


వైరా: మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ జైపాల్..


ఎర్రుపాలెం: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శిరీష


వైరా ఎంపీడీఓ కార్యాలయంలో..


వైరారూరల్: కొష్టాల గ్రామంలో..


వేంసూరు: మండల పరిషత్ కార్యాలయంలో..


పెనుబల్లి : తహసీల్దార్ కార్యాలయంలో..


కల్లూరు రూరల్: తహసీల్దార్ కార్యాలయంలో..

పాఠశాల, విద్యార్థులకు వితరణలు


కొణిజర్ల: రూ.50 వేల విరాళం అందజేస్తున్న దాతలు


వైరారూరల్: ల్యాప్‌టాప్ అందజేస్తున్న శ్రీలత

కొణిజర్ల: తాను పని చేస్తున్న పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయురాలు తన వంతు సాయంగా రూ. 50 వేలు విరాళంగా అందించారు. మండలంలోని పెద్ద మునగాల ప్రాతమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా పివెంకటరమణ, బొడ్డు కృష్ణ దంపతులు పాఠశాల అభివృద్ధి నిమిత్తం రూ 50 వేలు విరాళంగా మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరికపల్లి శ్రీనివాసరావు, ఎస్ఎంసీ చైర్మన్ మీసాల నాగసైదులు, కోఆప్షన్ సభ్యుడు పరికపల్లి అంజయ్య, సోలా శ్రీను, నరసయ్య, నరసింహారావు, ఉపాధ్యాయులు సుధారాణి, అక్తర్, తూమాటి సైదుబాబు, వార్డెన్ శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భోజన ప్లేట్లు..

సత్తుపల్లిరూరల్: మండల పరిధిలోని కిష్టారం ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్య్ర దినోత్సవం, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పుట్టినరోజు సందర్భంగా గ్రామ పెద్దలు కొడిమెల అప్పారావు విద్యార్థులకు స్టీల్ ప్లేట్లను హెచ్‌ఎం కొండా ప్రభుదాస్‌కు అందచేశారు. సర్పంచ్ చెట్టుమాల రేణుక, పానెం ఈశ్వర్, మామిళ్లపల్లి కృష్ణయ్య, కొలపనేని ధనంజయ్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బ్యాగులు, నోట్‌బుక్స్, పలకలు..

కారేపల్లి: మండల పరిధిలోని పాటిమీదిగుంపు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగులు, పలకలు, నోట్ బుక్స్‌ను మంగళవారం వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి సురేష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కాశేశ్వరరావు, పాఠశాల హెచ్‌ఎం బి.సీతారాములు, విద్యాకమిటీ చైర్మన్ మల్సూర్, ఉపాధ్యాయులు సరిత, హేమ, శేషయ్య, దేవి, మరియమ్మ పాల్గొన్నారు.

చింతకాని: విద్యార్థులు కష్టపడి చదువి విద్యాభివృద్ధిని సాధించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ, మహ్మద్ హుస్సేన్ తెలిపారు. మండల పరిధిలోని రామకృష్ణాపురం, నేరడ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జ్ఞాపికలు, నగదు బహుమతులను అందజేశారు. రామకృష్ణాపురం పాఠశాలల్లోని విద్యార్థులకు శెట్టి మనోహర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శెట్టి శ్రీకాంత్, సతీష్, నేరడ పాఠశాలలోని విద్యార్థులకు షేక్ ఖాసీం సాహెబ్ జ్ఞాపకార్థం


కారేపల్లి: బ్యాగులు, పుస్తకాలతో విద్యార్థులు

అతని కుమారుడు బిక్కు సాహెబ్ బహుమతులతో పాటు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కన్నెబోయిన కుటుంబరావు, గొర్రెముచ్చు ఈశ్వరమ్మ, ఉపసర్పంచ్‌లు కల్వకుంట నిర్మల, దూసరి గోపాలరావు, ఎంపీటీసీలు కొల్లి యామిని, శెట్టి సురేష్, అంజయ్య, కొల్లి వెంకయ్య, షేక్ మదార్‌సాహెబ్, శంకర్‌రావు, నున్నా నాగమణి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ల్యాప్‌టాప్ బహూకరణ

వైరారూరల్: మండంలోని రెబ్బవరం జెడ్పీహెచ్ఎస్ డిజిటల్ ల్యాబ్‌కు డిజిటల్ ల్యాబ్ శిక్షకురాలు శ్రీలత రూ. 30 వేలు విలువ చేసే ల్యాప్‌టాప్‌ను బహూకరించారు. అదే విధంగా 6 నుండి 10వ తరగతి వరకు ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినీలకు దాతలు వడ్డే రామారావు, కొల్లి లక్ష్మీ, కేసా జనార్ధన్‌లు రూ. 20 వేల నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. అలాగే సిరిపురం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు ఎన్నారై వేమూరి సుధీర్ రూ. 25 వేలు, పూర్వ విద్యార్థులు రూ. 10 వేలు మొత్తం రూ. 35 వేల నగదు ప్రోత్సాహకాలను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో దాతలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేంసూరు: వేంసూరు మండలపరిధిలోని కుంచపర్తి పాఠశాల పూర్వ విద్యార్థి ఈడా చెన్నారావు ప్రతీ తరగతిలో మొదటిస్థానంలో ఉన్న విద్యార్థికి రూ.11వేలు నగదు బహుమతిగా అందించారు. రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్ బజ్జూరి రామారావు ప్రథమస్థానంలో ఉన్న విద్యార్థులకు రూ.6 వేలు బహుమతిగా అందించారు. అదే విధంగా పాఠశాల పూర్వ విద్యార్థి వానాపల్లి లక్ష్మీ ఉమామహేశ్వరరావు రూ.12 వేల విలువ గల మైకు వితారణగా అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీలం శ్రీనివాసరావు, దాయక నరసింహరావు గ్రామస్తులు పాల్గొన్నారు.


సత్తుపల్లిరూరల్: ప్లేట్లు అందజేస్తున్న దాతలు



చింతకాని: విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు..

'గృహలక్ష్మి' సర్వే ప్రారంభం

కారేపల్లి: మండలంలోని గ్రామాల్లో గృహలక్ష్మి సర్వే మంగళవారం ముమ్మరంగా ప్రారంభమయ్యింది. మండలవ్యాప్తంగా 41 గ్రామ పంచాయతీల నుంచి 5 వేల మంది పేదలు దరఖాస్తు చేసుకోగా, అత్యధికంగా భాగ్యనగర్‌తండా గ్రామం నుంచి 391 దరఖాస్తులు వచ్చాయి. మండలంలోని 41 గ్రామ పంచాయతీల్లో 40 గ్రామ పంచాయతీలు ఏజెన్సీ ప్రాంతంలో ఉండగా, మండల కేంద్రమైన సింగరేణి (కారేపల్లి) పంచాయతీ మాత్రమే మైదాన ప్రాంతంలో ఉంది. ఇదిలా ఉండగా సింగరేణి పంచాయతీని మినహాయించి ఏజెన్సీ గ్రామ పంచాయతీల నుంచి దరఖాస్తు చేసుకున్న గిరిజనేతరుల దరఖాస్తుల సర్వే నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కేవలం ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజనుల దరఖాస్తులకు అనుగుణంగా సర్వే చేపట్టుతున్నట్లు ఆయా గ్రామ పంచాయతీల్లో సర్వే చేపడుతున్నట్టు గ్రామ కార్యదర్శులు తెలిపారు. తమకు జిల్లా అధికారుల నుంచి గైడ్‌లైన్స్ వచ్చాయని, ఆ విధంగానే తొలుత ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజనులు ధరఖాస్తుల ఆధారంగా సర్వే చేస్తున్నామన్నారు.

బోనకల్: మండలంలోని ముష్టికుంట్ల, బోనకల్ గ్రామాలలో మంగళవారం తహసీల్దార్ పున్నం చందర్ ఆధ్వర్యంలో గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గృహలక్ష్మీ పథకానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్ధిదారులు అర్హులా, కాదా అనే వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శాస్త్రీ, ఆర్ఐలు లక్ష్మణ్ నాయక్, సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు కిరణ్, రఘు తదితరులు పాల్గొన్నారు.


కారేపల్లి: సర్వే చేస్తున్న అధికారులు


బోనకల్‌లో..

ఎమ్మెల్యే సండ్ర జన్మదిన వేడుకలు

సత్తుపల్లిటౌన్: ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య జన్మదిన వేడుకలను మంగళవారం సత్తుపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం, క్యాంప్ కార్యాయం, 4వ వార్డుతో పాటు పలు గ్రామాలలో కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

తల్లాడ: స్థానిక గ్రామ పంచాయతీ కాంప్లెక్స్ వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఎంపీపీ దొడ్డా శ్రీనువాసరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆర్.వీరమోహన్‌రెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ వెంకట్‌లాల్, నాయకులు దగ్గుల శ్రీనివాసరెడ్డి, జీవీఆర్, మువ్వా మురళి, ఎస్.రామారావు, దిరిశాల దాసురావు, పెరికె నాగేశ్వరరావు, ఆశీర్వాదం, రాజశేఖర్‌రెడ్డి, షేక్ ఈసూబ్, బద్దం కోటిరెడ్డి, ఆదూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వేంసూరు: మండల పరిషత్ కార్యాలయంలో కేక్ కట్ చేసి, అనంతరం వేంసూరు వృద్దుల శరణాలయంలో పండ్లు, కూరగాయలు, బియ్యం పంపిణీ చేశారు. ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, పాలా వెంకటరెడ్డి, గొర్ల శ్రీనివాసరెడ్డి, దొడ్డ వెంకటకృష్ణ రెడ్డి, పుచ్చాకాయల శంకర్‌రెడ్డి, పుచ్చాకాయల ఝాన్సీ లక్ష్మీ, పుచ్చాకాయల చెన్నాకేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు: సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య జన్మదిన వేడుకలను కల్లూరు నూతన బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఎంపీపీ బీరవల్లి రఘు, జెడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, పార్టీ మండలాధ్యక్షులు పాలెపు రామారావు, రైతుసమితి నాయకులు డాక్టర్ లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు, రామకృష్ణ, నాయకులు మేకల కృష్ణ, బోబోలు లక్ష్మణరావు, ఉప్పు సుబ్బారావు, ఎండీ ఇస్మాయిల్, కమ్మి, కాటమనేని వెంకటేశ్వరరావు, కొరకొప్పు ప్రసాద్, ఉబ్బన వెంకటరత్నం, ఏనుగుల అంజి, సీహెచ్ కిరణ్‌కుమార్, ఎస్‌డీ రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఫిట్ సెక్రటరీ ఉపేంద్రాచారి, క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ మాధవరెడ్డి, కోన వెంకటేశ్వర్లు, కంచర్ల శ్రీనివాస్, భారోత్ శ్రీనివాస్, గుమ్మడి వెంకటేశ్వర్లు, ఏవి రావు, సీతారామరాజు, జి.రవిబాబు, లింగమూర్తి, పాటి కిరణ్, కోటేశ్వరరావు, రాజేశ్వరరావు, సత్యనారాయణరెడ్డి, డేవిడ్ రాజ్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

పెనుబల్లి : మండల పరిషత్తు కార్యాలయం ఎదుట ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య జన్మదినం సందర్భంగా ఎంపీపీ లక్కినేని అలేఖ్య, జెడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కనగాల వెంకట్రావు, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు మందడపు అశోక్‌కుమార్, భుక్యా ప్రసాద్, కొత్తగుండ్ల అప్పారావు, లక్కినేని వినీల్ తదితరులు పాల్గొన్నారు.


సత్తుపల్లిటౌన్: కేక్ కట్ చేసి తినిపిస్తున్న కౌన్సిలర్ మట్టా ప్రసాద్


పేదలకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న గుండు ఉమామహేశ్వరరావు


తల్లాడ: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


వేంసూరు: కూరగాయలు, పండ్లు, బియ్యం వితరణ..


కల్లూరు: కేక్ కట్ చేస్తున్న నాయకులు


పెనుబల్లిలో..


కల్లూరు రూరల్: చిన్న కోరుకొండిలో..